بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 23.09.2022 (Telugu)**

# హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఖలీఫా హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్ (రజి) తఆలా అన్హు అభిమానపు సిటిలేని విశ్వాసభరిత సంఘటనల ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 23.09.2022 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

అష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్దహు లా షరీకలహు వ అష్హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజు బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్ - బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం - అల్ హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ - అర్రహ్మా నిర్రహీం - మాలికి యౌమిద్దీన్ - ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్ - ఇహ్దినస్సిరాతల్ ముస్తఖీమ - సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం ఘైరిల్ మఘ్జూబి అలైహిం వలజ్జాల్లీన్. (ఆమీన్)

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి) సద్గుణములు ప్రస్తావించబడు తుండెను. నేడు కూడ అదే చర్చ కొనసాగును. హజ్రత్ ఆయిషా (రజి) సూక్తి

اَلَّذِیۡنَ اسۡتَجَابُوۡا لِلّٰہِ وَالرَّسُوۡلِ مِنۡۢ بَعۡدِ مَاۤ اَصَابَہُمُ الۡقَرۡحُ ؕ لِلَّذِیۡنَ اَحۡسَنُوۡا مِنۡہُمۡ وَاتَّقَوۡا اَجۡرٌ عَظِیۡمٌ

అనగా "గాయపడిన తర్వాత కూడ అల్లాహ్‌ను, ప్రవక్తను అనుసరించిన వారిలో సత్కార్యములు చేసి ధర్మబద్ధముగా వ్యవహరించిన వారికి గొప్ప ప్రతిఫలమున్నది." ఆధారంగా తమ సోదరి కుమార్తె ఉర్వ తో ఇట్లనిరి. ఉహద్ యుద్ధము రోజున దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు బాధ కలిగినది. అన్యారాధకులు వెళ్లిపోయిన తర్వాత మరల తిరిగి వస్తారనే ఆందోళన వారి సల్లంకు కలిగినది. అన్యారాధకులను వెంబడించుటకు ఎవరు వెళ్తారని వారు సల్లం ప్రశ్నించిరి. అప్పుడు 70 మంది ఈ పనికి తమను తాము సమర్పించుకున్నారు. వారిలో హజ్రత్ జుబైర్ (రజి), హజ్రత్ అబూబకర్ (రజి) కూడ వుండిరి.

అబూసుఫ్యాన్ ఉహద్ యుద్ధము తర్వాత వచ్చే సంవత్సరం బదర్ ప్రాంతములో యుద్ధము కొరకు వాగ్దానము చేసి తమ సైన్యమును తీసుకొని మక్కా వైపు బయలు దేరెను. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) ఇట్లు తెలిపిరి. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరింత జాగ్రత్త కొరకు 70 మంది అనుచరులతో కూడిన ఒక సైన్యమును ఖురైష్ సైన్యము వెనుక పంపిరి. ఇందులో హజ్రత్ జుబైర్ (రజి), హజ్రత్ అబూబకర్ (రజి) కూడ వుండిరి. బుఖారీలో ఒక కథనము ఇట్లు గలదు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సాద్ బిన్ వఖ్ఖాస్ (రజి)ను ఖురైష్ సైన్యము గురించి సమాచారము తెలుసుకొని రావాలని వారి వెనుక పంపుతు ఇట్లనిరి. ఖురైష్‌లు ఒంటెలపై స్వారీ చేస్తూ అశ్వములు ఖాళీగా వున్నచో వారు తిరిగి మక్కా వెళ్తున్నారని భావించవలెను. కాని వారు అశ్వములను స్వారీ చేస్తున్నచో వారు సదుద్దేశముతో లేరని అర్థము చేసుకొనుము. వారు మదీనా వైపు వెళ్తున్నచో వెంటనే నాకు సమాచారము అందించుము. ఇంకా వారు సల్లం ఇట్లనిరి. అల్లాహ్ ప్రమాణముగా! ఇప్పుడు గనక ఖురైష్‌లు మదీనాపై దాడి చేసినచో వారి అంతు చూస్తాం. కాని ఖురైష్ సైన్యము మక్కా వెళ్తున్నదని వారికి త్వరలోనే తెలుపబడెను.

హుదైబియహ్ ఒప్పందము ప్రకారము అబూజందల్‌ను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తిరిగి పంపినప్పుడు అనుచరులు చాలా ఉద్రేకమునకు గురైరి. ఈ సంఘటనను తెలుపుతు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) కూడ తెలిపినారు. వారిట్లు అన్నారు. ఒకసారి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను ఉద్ధేశిస్తు ఇట్లనిరి. నేను మీకు చాలా ఆదేశములను ఇచ్చాను. కాని నేను మీలోని వినమ్రులైన వ్యక్తులలో కూడ కొన్ని సార్లు నిరసన స్ఫూర్తి చూసినాను. కాని అబూబకర్ (రజి)లో నేనెన్నడు నిరసన స్ఫూర్తిని చూడలేదు. సారాంశమేమనగా హుదైబియహ్ ఒప్పందము సందర్భమున హజ్రత్ ఉమర్ (రజి) వంటి వ్యక్తి కూడ ఆందోళనకు గురయ్యెను. ఇదే ఆందోళన పరిస్థితిలో హజ్రత్ అబూబకర్ (రజి) వద్దకు చేరుకొని ఇట్లనిరి. మనము ఉమ్రా చేస్తామని అల్లాహ్ తఆలా మనతో వాగ్దానము చేయలేదా? అవును అల్లాహ్ వాగ్దానము గలదని వారు బదులిచ్చిరి. అల్లాహ్ మనకు సహకరించునని, మమ్ము బలపరచునని మనతో వాగ్దానము చేయలేదా? అవునని హజ్రత్ అబూబకర్ (రజి) సమాధానమిచ్చిరి. అలాంటప్పుడు మనము ఉమ్రాహ్ చేశామా? అని వారడిగిరి. హజ్రత్ అబూబకర్ (రజి) తిరిగి ఇట్లడిగిరి. ఉమర్! మనము ఈ సంవత్సరమే ఉమ్రాహ్ చేస్తామని అల్లాహ్ ఎప్పుడన్నాడు. మనకు విజయము, సహాయము లభించినదా? అని ఉమర్ (రజి) మరల అడిగిరి. హజ్రత్ అబూబకర్ (రజి) ఇట్లు బదులిచ్చిరి. విజయము, సహాయము అర్థమేమిటో అల్లాహ్, అతని ప్రవక్తకే మనకంటే ఎక్కువ తెలుసు. కాని ఈ సమాధానముతో ఉమర్‌కు సంతృప్తి కలుగలేదు. ఇదే ఆందోళన పరిస్థితిలో వారు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొని ఇట్లు వేడుకొనిరి. మనము ప్రదక్షణ చేస్తూ మక్కాలో ప్రవేశించెదమని మనతో అల్లాహ్ తఆలా వాగ్దానము చేయలేదా? అవునని వారనిరి. మనము దేవుని సంస్థ కాదా, అతడు విజయము, సఫలము అందిస్తానని మనతో వాగ్దానము చేయలేదా అని వారు మరల అడిగిరి. అవునని వారు సల్లం బదులిచ్చిరి. హజ్రత్ ఉమర్ (రజి) ఇట్లనిరి. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం! మనము ఉమ్రాహ్ చేశామా? ఇదే సంవత్సరం మనము ఉమ్రాహ్ చేస్తామని అల్లాహ్ ఎన్నడు చెప్పినాడని వారు సల్లం అడిగిరి. ఈ సంవత్సరం ఉమ్రాహ్ చేయబడునని నేను భావించాను. దేవుడు ఎలాంటి సమయము నిర్ణయించలేదు. విజయము, సహాయము గురించి వాగ్దాన భావమేమిటి? వారు సల్లం ఇట్లనిరి. దేవుని సహాయము తప్పక వచ్చును. అతను చేసిన వాగ్దానము కూడ తప్పక పూర్తి అగును. హజ్రత్ అబూబకర్ (రజి) ఇచ్చిన సమాధానమే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇచ్చిరి.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇతర మతస్తులను కూడ చాలా మంచిగా చూసుకునేవారు. ఒకసారి హజ్రత్ అబూబకర్ (రజి) సమక్షములో అల్లాహ్ ప్రమాణముగా అతడు మూసాకు ప్రవక్తలందరిపై ఆధిక్యత నొసంగెనని ఒక యూదుడు అనెను. బదులుగా హజ్రత్ అబూబకర్ (రజి) అతని చెంపపై ఒక దెబ్బ కొట్టిరి. ఈ సంఘటన గురించి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలియగా వారు సల్లం హజ్రత్ అబూబకర్ (రజి)ను కోపగించుకొని, ఇట్లనిరి. ఇలా ఎందుకు చేశావు? ఇష్టమున్నట్లు విశ్వసించుటకు ఆ యూదునికి స్వేచ్ఛ గలదు. అనగా అతడు తన విశ్వాసము ప్రకారము ఏదైనా మాట్లాడవచ్చును.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో హజ్రత్ అబూబకర్ (రజి)కు గల ప్రేమాభినా మమును తెలుపుతు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. మక్కా నుండి మదీనాకు వలస వెళ్తున్న ప్పుడు, వారు సల్లం పరమపదించినప్పుడు కూడ హజ్రత్ అబూబకర్ (రజి)కు దైవ ప్రవక్త సల్లల్లాహు

అలైహి వసల్లంతో అభిమాన సంబంధముండెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై నస్ర్ అధ్యాయము అవతరించినప్పుడు అందులో వారి సల్లం మరణవార్త సంజ్ఞ రూపంలో వుండెను. వారు సల్లం తమ అనుచరులను సంబోధిస్తు ఇట్లనిరి. అల్లాహ్ తఆలా తన దాసునికి తన మిత్రుత్వము లేదా ప్రాపంచిక అభివృద్ధిలో ఏదేని ఒక దానికి అనుమతి ఇచ్చెను. కావున నేను దైవ మిత్రుత్వమునకు ప్రాధాన్యతనిచ్చాను. అనుచరులందరు ఇది విని సంతోషపడిరి. కాని హజ్రత్ అబూబకర్ (రజి) గట్టిగా కేకలు పెట్టిరి. వారు అచేతనంగా ఏడుస్తు ఇట్లనిరి. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మీ కొరకు మా తల్లిదండ్రులు, భార్యాపిల్లలందరు త్యాగమగుదురు గాక! మీ కొరకు మేము ప్రతి వస్తువును త్యాగము చేయుటకు సిద్ధముగా వున్నాము. ఒక చిరంజీవి అనారోగ్యమునకు గురైనప్పుడు మేకపోతు బలిదానము ఇవ్వబడునట్లే హజ్రత్ అబూబకర్ (రజి) తమను, తమ బంధుమిత్రులందరిని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు బలిదానము ఇచ్చుటకు సిద్ధమైరి. ఇలా హజ్రత్ అబూబకర్ (రజి) ఏడుస్తున్నందుకు హజ్రత్ ఉమర్ (రజి)తో సహా అనుచరుంలదరు ఆశ్చర్యానికి గురైరి. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అందరిలో నాకు అబూబకర్ (రజి) ఎంతగా ఇష్టమనగా అల్లాహ్ తఆలాతో పాటు మరొకరిని స్నేహితునిగా చేసుకొను అనుమతి వున్నచో నేను అబూబకర్‌ను స్నేహితునిగా చేసుకొనువాడిని. కాని ఇప్పటికి వీరు నా మిత్రులే. అనంతరం ఇట్లనిరి. నేను ఆదేశిస్తున్నాను. మస్జిద్‌లోకి తెరుచుకొను కిటికీలన్నిటిలో అబూబకర్ కిటికీ తప్ప మిగతా అన్నిటిని మూసివేయాలని నేడు నేను ఆదేశిస్తున్నాను. ఇలా వారు సల్లం హజ్రత్ అబూబకర్ (రజి) పట్ల తమ అభిమానమును మెచ్చుకొనిరి. ఎందుకనగా ఈ అభిమానము సంపూర్ణమైనది. ఈ విజయము, సహాయము వెనుక మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరణవార్త దాగివున్నదని వారికి తెలిసిపోయెను. అందుకే వారు తమను, తమ బంధుమిత్రుల ప్రాణాలను పరిహారంగా చెల్లించదలచిరి.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. హదీసులలో ఇట్లు గలదు. ఒకసారి హజ్రత్ అబూబకర్ (రజి) కు హజ్రత్ ఉమర్ (రజి) మధ్య ఏదో వాగ్వాదము సంభవించెను. వివాదము పెరిగే అవకాశమున్నదని హజ్రత్ అబూబకర్ (రజి) అక్కడి నుండి వెళ్ళిపోసాగిరి. హజ్రత్ ఉమర్ (రజి) హజ్రత్ అబూబకర్ (రజి) చొక్కా పట్టుకొని నాకు సమాధానము ఇవ్వమనిరి తద్వారా హజ్రత్ అబూబకర్ (రజి) చొక్కా చినిగిపోయెను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొని హజ్రత్ ఉమర్ (రజి) తమ తప్పును అంగీకరించిరి. బదులుగా వారు సల్లం ఇట్లనిరి. ప్రపంచము మొత్తం నన్ను నిరాకరించినప్పుడు అబూబకర్ నన్ను విశ్వసించెను. అన్ని రకాలుగా నాకు సహకరించెను. ఇంతలోనే హజ్రత్ అబూబకర్ (రజి) కూడ చేరుకొనిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆగ్రహమును చూసి తమ పొరపాటును అంగీకరించ సాగిరి. వారి సల్లం బాధను భరించలేకపోవడమే హజ్రత్ అబూబకర్ (రజి) అభిమానముకు దర్పణం.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అస్తమించిన తర్వాత కొన్ని తెగలు జకాత్ చెల్లించుటకు నిరాకరించగా హజ్రత్ అబూబకర్ (రజి) వారితో యుద్ధమును సంకల్పించిరి. హజ్రత్ ఉమర్ (రజి) మెతకవైఖరికి సలహా ఇచ్చిరి. కాని హజ్రత్ అబూబకర్ (రజి) ఇట్లు సమాధానమిచ్చిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశమును రద్దు చేయు ధైర్యము అబూఖహాఫా కుమారునికి గలదా? ఈ ప్రజలు వారి సల్లం కాలములో ఒక త్రాడు జకాత్‌లో చెల్లించినను నేను దానిని కూడ వసూలు చేయుదును. వీరు జకాత్ చెల్లించనంత వరకు నేను విశ్రాంతి తీసుకోను. ఆదరాభిమానాల ఉదాహరణ ఇది. క్లిష్టమైన పరిస్థితులలో కూడ అనుచరులు యుద్ధము చేయకూడదని సలహా ఇచ్చినప్పుడు మహా

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశమును పూర్తి చేయుటకు హ॥జ్రత్ అబూబకర్ (రజి) సన్నద్ధమైరి. ఇలాగే ఉసామా సైన్యమును నిలిపివేయాలని అనుచరుల అభిప్రాయమును రద్దు చేస్తూ సైతం హ॥జ్రత్ అబూబకర్ (రజి) ఇట్లనిరి. శత్రువులు బలం పెంచుకొని మదీనాను జయించి ముస్లిం మహిళల శవములను కుక్కలు ఈడ్చుకెళ్లినను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సిద్ధము చేసిన సైన్యమును నేను ఆపలేను.

ఇరాక్ విజయములలో లభించిన ఒక చద్దరును హ॥జ్రత్ ఖాలిద్ (రజి) సైనికుల అభిప్రాయముతో హ॥జ్రత్ అబూబకర్ (రజి)కు పంపి, ఇట్లు వ్రాసిరి. దీనిని మీరు తీసుకోండి. ఇది మీ కొరకు కానుక. కాని వారు దానిని స్వీకరించుటకు ఒప్పుకోలేదు. తమ బంధువులకు కూడ ఇవ్వలేదు. దానిని వారు హ॥జ్రత్ ఇమామ్ హుసేన్ (రజి)కు బహుకరించిరి.

హుజూర్ ఇట్లనిరి. మిగతా విషయములు తర్వాత ప్రస్తావించబడును. ఇన్‌షాఅల్లాహ్.

ఖుత్బా జుమా చివరలో హుజూరె అన్వర్ ఇద్దరు మృతుల గురించి ప్రస్తావించిరి. వీరిలో మొదటి వారు గౌ॥ సమీవుల్లాహ్ సియాల్ గారు వకీలె జిరాఅత్ రబ్వా కాగా మరొకరు గౌ॥ సిద్దీఖ బేగం గారు భర్త కీ॥ శే॥ అలీ అహ్మద్ గారు ముఅల్లిమ్ వఖ్ఫె జదీద్ గారు. ఈ ఇద్దరు మృతుల పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని కూడ హుజూరె అన్వర్ ప్రకటించిరి.

**అల్ హందులిల్లాహి నహ్‌మదుహు వనస్తఈనుహు వనస్తఘ్‌ఫిరుహు వ నూమిను బిహి వ నతవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్‌ఫుసినా వ మిన్ సయ్యిఆతి ఆమాలినా మంయ్యహ్‌దిహిల్లాహు ఫలా ముజిల్లలహు వమంయ్యుజ్‌లిల్‌హు ఫలా హాదియలహు వనష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వనష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. ఇబాదల్లాహి రహిమకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్‌సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్‌హా అనిల్ ఫహ్‌షాఇ వల్ మున్‌కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్. ఉజ్‌కురుల్లాహ యజ్‌కురుకుం వద్‌వూహు యస్తజిబ్‌లకుం వలజిక్‌రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*